ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.07-07-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో మహిళల సాధికారతకు తమ ప్రజా ప్రభుత్వం కట్టుబడి వుందని వారికి వచ్చే శాసనసభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు ఇ ప్పించ్చే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

2. రాష్ట్రంలో పెరుగుతున్న సీజనల్ వ్యాధులు దృష్ట్యా అత్యవసర మందుల సరఫరా నిరాటంకంగా కొనసాగే విధంగా చూడాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

3. తెలంగాణకు వచ్చే జలాల్లో ఒక్క చుక్క ను కూడా వదులుకొనేది లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

4. దేశంలో ఆయిల్ పామ్ రైతులకు ఏర్పడిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని పామాయిల్ దిగుమతులపై విధానాన్ని సవరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

**ANAMAHOTSAVAM**

ష్ట్రంలో మహిళల సాధికారతకు తమ ప్రజా ప్రభుత్వం కట్టుబడి వుందని వచ్చే శాసనసభ ఎన్నికల్లో మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈరోజు

ఆయన వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ... త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లలో మహిళా రిజర్వేషన్లు అమలవుతాయని అన్నారు.

**బైట్ ... రేవంత్ రెడ్డి**

రాష్ట్ర వ్యాప్తంగా 2025 వన మహోత్సవంలో ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని.... ప్రతి ఇంట్లో మహిళలు మొక్కలు నాటి , వాటిని తమ పిల్లలను చూసుకున్నట్లు జాగ్రత్తగా సంరక్షించాలని ముఖ్యమంత్రి కోరారు. మనం పర్యావరణాన్ని కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందన్నారు.

MIDDAY

**DAMODAR:**

రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్నందున ఆటంకం లేకుండా అత్యవసర మందుల సరఫరా కొనసాగాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. హైదారాబాద్ లో ఈరోజు ఆయన కోఠి లోని TGMSIDC కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... కనీసం మూడు నెలలకు మందులు నిల్వ ఉంచేందుకు చురుకైన చర్యలు తీసుకోవాలని, వైద్య విద్యా డైరెక్టర్, వైద్య విధాన పరిషత్ కమిషనర్, ఆరోగ్య శాఖ డైరెక్టర్లను ఆదేశించారు. ప్లేట్లేట్ సపరేషన్ పరికరాలు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని, టి - డైగ్నోస్టిక్స్ హబ్ ల పరిధిలో వైద్య పరీక్షలు జరగాలని మంత్రి సూచించారు.

**PN**

**కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ ప్రసంగం**

కాకతీయ యూనివర్సిటీలో ఈరోజు పట్టాలు తీసుకుంటున్న విద్యార్థులు కేవలం డిగ్రీలు మాత్రమే తీసుకోలేదని, దేశం పట్ల నమ్మకాన్ని , బాధ్యతను కూడా తీసుకుంటున్నారని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఈరోజు కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో

పాల్గొన్న ఆయన 2015 నుంచి 2021 వరకు డిగ్రీ, పీజీ కోర్సులలో 564 మంది విద్యార్థులకు బంగారు పతకాలు , 387 పీహెచ్డీ లు పూర్తి చేసిన వారికి పట్టాలను అందించారు. అంతకుముందు ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...

**సౌండ్ బైట్: జిష్ణు దేవ్ వర్మ (గవర్నర్)**

**పిటిసి, వరంగల్**

**CHOUHAN – MAIZE:**

దేశంలో మొక్కజొన్న సాగును పెంచడానికి బహుళ భాగస్వాము ల విధానం అవసరమని కేంద్ర వ్యవసాయం , రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ శాస్త్రవేత్తలు , రైతులు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పరిశ్రమ రంగం కలిసి పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన FICCI 11వ భారత మొక్కజొన్న సదస్సులో శివరాజ్ సింగ్ ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు.

**NSD**

**BJP:**

కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత ధోరణి చూపిస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. అక్బరుద్దిన్ కళాశాల భవనంతో పాటు అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చి వేయకపోతే గట్టి పోరాటాన్ని చూడవలసి వస్తుందని అన్నారు. అక్బరుద్దిన్ కు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం చూపిస్తోందని రామచందర్ రావు విమర్శించారు. సల్కం చెరువు ఒడ్డున నిర్మించిన అక్బరుద్దిన్ ఒవైసీ వివాదాస్పద కళాశాల విషయంలో పాలనా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుందని, మూసి నదీ ఒడ్డున పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చివేస్తున్నారని అన్నారు.

PN
BREAK

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**CENSUS:**

రాబోయే జనగణన సమయంలో స్వీయ గణన కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ అందుబాటులో ఉంటుంది. ఇది 2027 జనాభా లెక్కింపులోని రెండు దశలకు అందుబాటులో ఉంటుంది. ఇది దేశంలో మొట్టమొదటి డిజిటల్ జనాభా లెక్కింపు అని, ఇంగ్లీష్, హిందీ, ప్రాంతీయ భాషలలోని మొబైల్ యాప్‌లను ఉపయోగించి డేటాను సేకరిస్తారని రిజిస్ట్రార్ జనరల్ , భారత జనాభా లెక్కల కమిషనర్ సోషల్ మీడియా పోస్ట్‌లో చెప్పారు. డేటా సేకరణ కోసం ఎన్యూమరేటర్లు , సూపర్‌వైజర్లు వారి స్వంత మొబైల్ పరికరాలను ఉపయోగిస్తారని తెలియజేశారు.

**NSD**

**పొంగులేటి, జూపల్లి కృష్ణారావు**

అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయాన్ని పండగ చేసిన తమ ప్రభుత్వం, తెలంగాణకు వచ్చే జలాల్లో ఒక్క చుక్క ను కూడా వదులుకొనేది లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో 536 మంది చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఈరోజు రాష్ట్ర పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) లో పరిధిలోని 21

నియోజకవర్గాలలో విడతలవారీగా 13వేల 266 చెంచు కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని మంత్రి హామీ ఇచ్చారు.

బైట్ ... పొంగులేటి

పర్యాట శాఖ మంత్రి కృష్ణారావు మాట్లడుతూ... తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ఇది ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అన్నారు.

**బైట్స్ ... జూపల్లి**

**పిటిసి, నాగర్ కర్నూల్**

**TUMMALA:**

దేశంలో ఆయిల్ పామ్ రైతులకు తీవ్ర నష్టం జరిగినందువల్ల పామాయిల్ దిగుమతులపై కేంద్ర విధానాన్ని సవరించడానికి ముందుకు రావాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆయన దక్షిణాది రాష్ట్రాల సమిష్టి కృషి కోసం సమిష్టి ప్రయత్నాన్ని ప్రారంభించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులతో సంప్రదింపులు జరిపారు. ఈశాన్య రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులతో కూడా తుమ్మల నాగేశ్వరరావు సంప్రదింపులు జరిపి కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయంలో విజ్ఞప్తి చేసేందుకు ముందుకు రావాలని సూచించారు.

**PN**

**SEETHAKKA:**

రైతులను మోసం చేసే విత్తన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క హెచ్చరించారు. ములుగు జిల్లా, నాగారం గ్రామంలో ITDA నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో రైతులకు విత్తనాల కొనుగోలు చెక్కుల పంపిణి కార్యక్రమంలో మంత్రి

మాట్లాడుతూ...  నకిలీ విత్తనాలు సరఫరా చేసి పంట నష్టానికి కారకులైన విత్తన కంపెనీలపై గత ఆరు నెలలుగా పోరాటం చేసి విజయం సాధించిన రైతులను అభినందించారు. ప్రభుత్వం బహుళపక్ష కంపెనీలపై పోరాడి రైతులకు నష్ట పరిహారం ఇప్పించిందని చెప్పారు.

**PTC, MULUGU**

**WEATHER:**

రాష్ట్రంలో ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో రేపు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురియవచ్చునని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. అలాగే, ఈ జిల్లాల్లో వచ్చే 72 గంటలు కూడా ఇదే పరిస్థితి ఉండవచ్చు. రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు సాధారణంగా ఉన్నాయి.

**PN**

**దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్**

మంచిర్యాల జిల్లాలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ పర్యటించారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి రైల్వే స్టేషన్లను సందర్శించి అమృత్ భారత్ లో భాగంగా రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.  ఈ సందర్భంగా సందీప్ మాథుర్ మాట్లాడుతూ...  బల్లార్షా నుండి కాజీపేట వరకు    అమృత్ భారత్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్ల విస్తరణ పనులు పర్యవేక్షించి తనిఖీ చేయడం జరిగిందన్నారు. మంచిర్యాల రైల్వే స్టేషన్లో త్వరలోనే వందే భారత్ రైలు తోపాటు పలు రకాల ఎ        క్స్ ప్రెస్  రైళ్ళు ఆపేందుకు కృషి చేస్తానన్నారు.

పిటిసి, మంచిర్యాల

**KTR:**

ములుగు జిల్లాలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకట రమణారెడ్డి, అనేక మంది పార్టీ కార్యకర్తలపై పోలీస్ జులం ను పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఖండించారు. చిక్కు రమేష్ ఆత్మహత్య చేసుకోవడానికి మంత్రి సీతక్క అనుచరులు కారణమని కనుక మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, వెంకట రమణారెడ్డి రమేష్ మృతి పట్ల నిరసన తెలిపిన బీఆర్ఎస్ కార్యకర్తలను నాయకత్వం వహించారు. అయితే వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేసి అరెస్ట్ చేశారు.  పోలీసుల జులంపై తారక రామారావు స్పందిస్తూ... ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలకు తావు లేదా అని ప్రశ్నించారు.

PN

**DEALTH TOLL:**

సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలో సిగాచీ పరిశ్రమ పేలుడులో మరో ఇద్దరు మరణించడంతో మృతుల సంఖ్య 42 కు పెరిగింది. డీఎన్ఏ పరీక్షలు సరిపోవడంతో వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఒడిస్సాకు చెందిన జితేందర్ నిన్న ఆసుపత్రిలో చనిపోగా, బీహార్ కు చెందిన మన్మోహన్ చౌదరి శనివారం రాత్రి చనిపోయారని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పరితోష్ పంకజ్ తెలిపారు. కాగా, అంతకుముందు చనిపోయిన మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.

PTC, SR

**మన్సుఖ్ మాండవీయ**

కేంద్ర క్రీడలు,  యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశమయ్యారు. ఖేలో ఇండియా గేమ్స్, 40వ నేషనల్ గేమ్స్ ఇతర

జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు తెలంగాణకు అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చే శారు. ఖేలో ఇండియా పథకం కింద క్రీడాకారుల శిక్షణ , క్రీడా వసతుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. జాతీయ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణ ఛార్జీల్లో రాయితీ కల్పించాలని కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మన్సుఖ్ మాండవీయని కోరారు.

PN

CLOSING ANNOUNCEMENT

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం.. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 7th JULY, 2025**
**SDP:HR (Released at 16:49) PAGE NO: 01**

**WEATHER:** Heavy to very heavy rain accompanied by thunderstorm, lightning and gusty winds is likely to occur at isolated places in Adilabad, Komaram Bheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad districts of State tomorrow. The Meteorological Centre said in its daily weather report that the same situation is likely to prevail in Adilabad, KomaramBheem Asifabad, Mancherial districts of Telangana in the next 72 hours. Southwest monsoon has been Normal over Telangana. Rain occurred at many places over the state during the last 24 hours, the report added. PN 8

**SEETHAKKA:** State Panchayat Raj, Women and Child Welfare Minister Dr Danasari Anasuya Seethakka issued a strong warning to seed organisers that any attempt to cheat farmers would be dealt with strictly. Speaking at a cheque distribution program for seed farmers at the ITDA Skill Development Center Vajedu mandal in Nagaram village in Mulugu district, Seethakka called it a “victory for farmers” who had been fighting for compensation for the past six months against seed companies which supplied spurious seeds believed to have caused crop failure and reduced yields. The Minister said the government fought with multinational companies and ensured that they paid compensation to farmers. This is the result of persistent effort and unity,” the minister said. She appreciated

the efforts of Mulugu District Collector Diwakar in resolving the issue. Seethakka urged farmers to be vigilant while dealing with seed companies. PTC/MULGU12

**DAMODAR:** State Medical and Health Minister Damodar Rajanarasimha has directed officials to ensure an uninterrupted supply of essential medicines, especially in light of surge in seasonal illnesses across State. At a review meeting held today at TGMSIDC office in Koti in Hyderabad today, the Minister instructed Director of Medical Education (DME), Commissioner of Vaidya Vidhana Parishad (VVP), and Director of Health to take proactive steps in maintaining adequate stocks of medicines for a minimum of three months in the central medical stores. He also stressed need for proper functioning of platelet separation machines and instructed that all diagnostic tests, including scans, be carried out within T Diagnostics Hubs. The Minister reiterated the State government's commitment to enhancing public health services across Telangana, an official statement said.PN11



**VANAMAHOTSAVAM:** Chief Minister Revanth Reddy said People's Government is committed to the empowerment of the women community and announced that he will take the responsibility of giving 60 party tickets to women in the next Assembly elections. Launching 'Vana Mahotsavam 2025' at PJT Agriculture University in Rajendranagar, Hyderabad today, he listed out the women empowerment schemes of the State government including the responsibility of setting up solar plants and running government schools to girls. He said the state government has set the target of planting 18 crore saplings under ' Vana Mahotsavam 2025' this year. Revanth urged mothers to take the responsibility of planting saplings in their children's name. The Chief Minister underscored that nature will protect us if we take care of it. He also said government provided 21,000 crore rupee loans to women groups this year and highlighted State government is providing free RTC bus travel to women. He said his government also encouraged them to rent out a fleet of 1000 buses to RTC. He said women SHGs will also be formed in the Urban areas too. MIDDAY**(SB)** 15

**BJP:** State BJP State President Ramachandra Rao today issued a strong statement accusing Congress government of selective justice and warned of dire consequences if illegal constructions, including Akbaruddin Owaisi's college building, are not demolished immediately. Questioning the government's alleged inaction, Ramchandar Rao asked whether there is one justice for Akbaruddin and another for the poor. He criticised the administration for sparing the controversial college, allegedly built on the Salkam Cheruvu lake bed, while thousands of poor

and middle-class families face demolition of their homes in Musi river catchment areas. He demanded immediate action and if government failed to act, BJP would take matters into its own hands “on behalf of the people. PN 10

**CENSUS:** A special dedicated web portal will be available for self-enumeration during the upcoming Census. It will be available for both the phases of Census - 2027. In a series of social media posts, the Registrar General and Census Commissioner of India said it will be the first digital census in the country and the data will be collected using Mobile Apps in English, Hindi and regional languages. It added that enumerators and supervisors will use their own mobile devices for data collection. NSD 7

-



**KTR:**BRS working president KT Rama Rao condemned the police excess against former BRS MLAs Peddi Sudharshan Reddy, Gandra Venkataramana Reddy and scores of party activists in Mulugu district today. He demanded resignation of Minister Dr. Anasuya Seethakka, whose followers allegedly are responsible for death of one Chukka Ramesh who committed suicide. BRS activists led by former MLAs Sudharshan Reddy and Venkataramana Reddy staged a peaceful protest over death of Ramesh. He demanded action against Congress leaders who forced Ramesh to take the extreme step. However, the police obstructed them and resorted to lathicharge before arresting them. Reacting to police excess Rama Rao questioned whether peaceful protests had no place in a democracy. PN 10

**CHOUHAN – MAIZE:** Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan has called for multi-stakeholder approach to boost maize cultivation in the country. He emphasized that State and central government scientists, farmers, agricultural universities, and industry must work together to fulfill this goal. Singh said this while addressing the FICCI's 11th India Maize Summit in New Delhi today. On the occasion, the Minister also felicitated progressive farmers for their exceptional contribution to maize cultivation. NSD7

**DEATH TOLL:** The death toll in the Sigachi Industries blast in Sangareddy has rose to 42, after two more victims succumbed to injuries and forensic tests confirmed two DNA matches, officials said. Sangareddy Superintendent of Police Paritosh Pankaj said Jitender, a native of Odisha, died at a Hospital yesterday morning, while Manmohan Choudhary from Bihar passed away on Saturday night. The SP said DNA matches of a body as well as a body part were confirmed, making the toll 42. Patancheru Government Hospital Superintendent Srinivas

Reddy explained that while 40 are complete bodies, two are just body parts which have been handed over to the respective families after DNA testing. The bodies were handed over to the respective families and sent to their native places with full police escort. Two constables accompanied each ambulance to ensure safe passage and official protocol. Meanwhile, the search operations continued at blast site, with personnel from Fire, SDRF, HYDRAA, local police and Revenue departments engaged in combing through debris. PTC/SR 14

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 7th JULY, 2025**

**SDP:HR (Released at 17:36) PAGE NO: 03**

**TUMMALA:** State Agriculture Minister Tummala Nageswara Rao has initiated a coordinated effort among Southern states to urge Centre to revise its policy on palm oil imports, which is severely affecting domestic oil palm farmers. In a bid to address the challenges faced by oil palm cultivators due to low import duties on crude palm oil, the Minister Tummala held consultations with Agriculture Ministers of Andhra Pradesh, Tamil Nadu, Kerala, and Karnataka. He also reached out to his counterparts in Northeastern States urging a collective appeal to the Union Government. Currently, the reduced import duty on crude palm oil has resulted in a surge of cheap imported oil in the Indian market. While this benefits millers, refiners, and retailers, domestic farmers are bearing the brunt of plummeting prices, the Minister said. PN 11

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy says he will take the responsibility of giving 60 party tickets to women in the next Assembly elections
2. Agriculture Minister Tummala Nageshwar Rao urge Centre to revise its policy on palm oil imports, which is severely affecting domestic oil palm farmers.
3. State Medical and Health Minister Damodar Rajanarasimha directs officials to ensure an uninterrupted supply of essential medicines, in light of surge in seasonal illnesses across State.
4. State Panchayat Raj Minister Dr Danasari Anasuya Seethakka warns seed organisers that any attempt to cheat farmers would be dealt with strictly.

**ORDER**

VANAMAHOTSAVAM – TUMMALA - DAMODAR – SEETHAKKA – CHOUHAN MAIZE -

**BREAK**